క్లుప్తంగా

అనుమతులు తప్పనిసరి

మద్దిపాడు: వినాయక చవితి పండగ సందర్భంగా గ్రామాల్లో గణేశ్ మండపాలు ఏర్పాటు చేసే వారు పోలీసు శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై శివబసవరాజు శుక్రవారం తెలిపారు. ప్రధాన వీధుల్లో వాహన రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిబంధనలు పాటించాలని సూచించారు. ఊరేగింపు సమయంలో మైక్ పర్మిషన్ తీసుకోవాలని చెప్పారు. గ్రామోత్సవంలో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మాల్యాద్రి రెడ్డికి అభినందనలు


కేతు మాల్యాద్రి రెడ్డి

పామూరు: నంద్యాల జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్‌గా చింతలపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కేతు మాల్యాద్రిరెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం ఆయనకు జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పువ్వాడి వెంకట సుజాత, యాదాల వెంకట సాయికిరణ్, పువ్వాడి రాంబాబు, షేక్ సెంట్రింగ్‌చాంద్ బాషా, కేతు ఎస్.వి.బ్రహ్మారెడ్డి, సర్పంచ్ రాగమ్మ, ఎంపీటీసీ సభ్యులు అభినందనలు తెలిపారు.

ఎస్సీ రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం


విత్తనాల కిట్లు పంపిణీ చేస్తున్న పెద్దిరాజు

జరుగుమల్లి: ప్రకృతి వ్యవసాయంలో రాణించేలా ఎస్సీ రైతులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ప్రకృతి వ్యవసాయ విభాగ యూనిట్ ఇన్‌చార్జి పి.పెద్దిరాజు పేర్కొన్నారు. మండలంలోని చింతలపాలెం గ్రామంలో ఎస్సీ రైతులకు రూ.10 వేల విలువైన నవధాన్యాలు, కూరగాయల విత్తనాల కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. వర్మి కంపోస్టు అందుబాటులో ఉందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ వేల్పుల హరిబాబు వీఏఏ వినయ్‌కుమార్‌రెడ్డి, రాజ్యలక్ష్మి, ధనలక్ష్మి, సుకన్య పాల్గొన్నారు.

19న మండల సర్వసభ్య సమావేశం

హనుమంతునిపాడు: ఈ నెల 20న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె.లలిత శుక్రవారం ఒక ప్రకటల్లో తెలిపారు. ఎంపీపీ గాయం సావిత్రి అధ్యక్షతన జరుగుతుందన్నారు.

20న సింగరాయకొండలో...

సింగరాయకొండ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 20వ తేదీన ఎంపీపీ కట్టా శోభారాణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ షేక్ జమీఉల్లా తెలిపారు. సమావేశంలో ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మండల, గ్రామ స్థాయి అధికారులు సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు.

సబ్సిడీపై యంత్ర పరికరాల పంపిణీ


కట్టర్‌ను రైతులకు అందజేస్తున్న ఎంపీటీసీ

వెలిగండ్ల: రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై యంత్ర పరికరాలు రైతులకు అందజేస్తుందని ఎంపీటీసీ సభ్యుడు డి. జనార్దన్ రెడ్డి అన్నారు. హుస్సేన్‌పురం రైతు భరోసా కేంద్రంలో 40 శాతం సబ్సిడీపై 3 చాప్ కట్టర్‌లను తమ్మినేనిపల్లి రైతులు కర్నాటి రమణారెడ్డి, తమ్మినేని శ్రీనివాసరెడ్డి, పల్నాటి రామ్‌భూపాల్‌కు శుక్రవారం అందజేశారు. శాఖ అసిస్టెంట్ యాసిన్, చిలకల నారాయణరెడ్డి, చింతగుంట్ల ప్రకాశం పాల్గొన్నారు.

రాములమ్మ కాలనీలో సమస్యలు పరిష్కరిస్తా


రాములమ్మ కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న వరికూటి

● వరికూటి అశోక్‌బాబు

సింగరాయకొండ: స్థానిక రాములమ్మ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు హామీ ఇచ్చారు. సింగరాయకొండలో మండల కాంప్లెక్స్ పక్కనే ఉన్న రాములమ్మ కాలనీలో శుక్రవారం రాత్రి ఆయన పర్యటించారు. కాలనీలో సుమారు 70 గృహాలు ఉన్నాయని ఒక్కో ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు ఉన్నాయన్నారు. సుమారు 20 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాల్సి ఉందని, డ్రైనేజీ నిర్మించాలని, నీటి సమస్య పరిష్కరించాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. అదనపు విద్యుత్ స్తంభాలు, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై వరికూటి స్పందిస్తూ.. సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ సర్దార్, మండల జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, యన్నాబత్తిన చిన్నా, షేక్ పటేల్, పఠాన్ రియాజ్, షేక్ సలీంబాషా, పంతగాని నరసింహారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


వలేటివారిపాలెం: పోషకాహారాన్ని అందజేస్తున్న సూపర్‌వైజర్ సునీత


పామూరు: పౌష్టికాహార ఆవశ్యకతపై ప్రదర్శనలో వివరిస్తున్న సూపర్‌వైజర్ పార్వతి

వలేటివారిపాలెం: గర్భిణులు పోషక ఆహారం తీసుకోవడం వలన పుట్టబోయే పిల్లలు ఆరోగ్యకర ంగా ఉంటారని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునీత పేర్కొన్నారు. పోలినేనిపాలెంలో శుక్రవారం ఈ అవగాహన కార్యాక్రమం సీడీపీఓ శర్మిస్తా సూచనలు మేరకు నిర్వహించినట్లు తెలిపారు. టీచర్లు అరుణ, కృష్ణకుమారి, హెల్పర్లు మల్లేశ్వరి , అమీనా, తల్లులు పాల్గొన్నారు.

ఉలవపాడు: విద్యార్థులు పోషకాహారం తీసుకోవాలని చాకిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సింధు తెలిపారు. శుక్రవారం పెద్దపట్టపుపాలెం ఉన్నత పాఠశాలలో అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పామూరు: పౌష్టికాహార ఆవశ్యకతపై గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎంవీఎస్ పార్వతి అన్నారు. రావిగుంటపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమం ప్రారంభించారు. వైద్య సిబ్బంది నదియా, షేక్ మోమిన్, అనూష, ఇంద్రజ, మంజుల, అన్నపూర్ణ, వై.నాగేంద్రమ్మ, పలువురు గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధే నిజమైన గురుదక్షిణ



అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

సీఎస్‌పురం (పామూరు): విద్యార్థుల అభివృద్ధే ఉపాధ్యాయులకు నిజమైన గురుదక్షిణ, వృత్తిలో సంతృప్తి అని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్.నాయబ్‌రసూల్ అన్నారు. స్థానిక పాఠశాలలో శుక్రవారం ఏపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని అభినందించారు. గణేషునిపల్లి ఎంపీపీఎస్‌లో పనిచేస్తున్న పి.నాగభూషణాచారి, ఉప్పలపాడు ఎంపీయూపీలో పనిచేస్తున్న డి.పున్నమ్మ, చెన్నపునాయునిపల్లి ఎంపీయూసీ స్కూల్‌లో పనిచేస్తున్న షేక్.చాంద్‌బాషాలను సన్మానించారు. నేతలు రాజ్‌కుమార్, తోట శ్రీనివాసులు, జె.ఎస్.ఆనంద్, సుబ్బరాయుడు, మాలకొండయ్య, చెన్నయ్య, సంజీవరాణి, రామక్రిష్ణ, రవీంద్ర, సునీతాదేవి, బి.శివప్రసాదాచారి, మల్లికార్జున పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం


ఇంకుడు గుంతపై అవగాహన కల్పిస్తున్న మలేరియా యూనిట్ అధికారి జ్ఞానశ్రీ

జరుగుమల్లి: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ, చికున్ గునియా, ఫైలేరియా సోకే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా యూనిట్ అధికారి జ్ఞానశ్రీ సూచించారు. శుక్రవారం చిరికూరపాడు సచివాలయ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని పర్యవేక్షించి పలు సూచనలు ఇచ్చారు. కాలనీలో దోమల నిర్మూలనకు ఎబేట్, పైరిత్రం పిచికారీ చేయించారు. నివాస ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా ప్రజలను అప్రమత్తం చేశారు. సీహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ అధికారి సాగర్, సూపర్‌వైజర్ చంద్రశేఖర్, హెచ్‌ఏ సురేష్, పీఎస్‌డీ విద్యుల్లత పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం


ఆరోగ్య సురక్ష సర్వే ప్రారంభిస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: ప్రజా ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంకు శ్రీ కారం చుట్టారని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో చైర్మన్ అబ్దుల్‌గఫార్ జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమం ప్రారంభించారు. హెల్త్ సెక్రటరీ కె. లక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

చెట్టు మీద నుంచి పడి కార్మికుడి మృతి

పీసీపల్లి: ఈత చెట్టు మీద నుంచి కల్లుగీత కార్మికుడు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈఘటన మండలంలోని అడవిలోపల్లిలో శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. పెద ఈర్లపాడు గ్రామానికి చెందిన పరుచూరు మాలకొండయ్య (63) కల్లుగీత కార్మికుడిగా పనిచేస్తున్నాడు. రోజూ వారిగా పని నిమిత్తం లక్ష్మక్కపల్లి గ్రామంలో కల్లు గీయడానికి వెళ్లాడు. ఈక్రమంలో చెట్టు మీద ఉండగా మోపు తెగిపోవడంతో కింద పడ్డాడు. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పనికి వెళ్లిన మాలకొండయ్య ఇంటికి తిరిగి రాకపోవడంతో బంధువులు వెతికేందుకు ఈతతోపుల్లోకి వెళ్లారు. మోపుతెగి కిందపడిన మాలకొండయ్య మృతదేహాన్ని గుర్తించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందిన మాలకొండయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

వినాయక చవితి ప్రశాంతంగా నిర్వహించుకోవాలి


గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ రంగనాథ్

జరుగుమల్లి: వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ దాచేపల్లి రంగనాథ్ సూచించారు. శుక్రవారం జరుగుమల్లి పోలీసుస్టేషన్‌లో వర్ధినేనివారిపాలెం, ఎస్ఎస్ కండ్రిక, గొంగటిరెడ్డిపాలెం, కె.బిట్రగుంట గ్రామాలకు చెందిన పలువురికి కౌన్సెలింగ్ ఇచ్చారు. జరుగుమల్లి ఎస్సై వి.వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కనిగిరి రూరల్: విద్యుత్ లైన్ మరమ్మతులు చేస్తున్న కారణం శనివారం కనిగిరి సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు టౌన్‌లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ పవన్ కుమార్ శుక్రవారం తెలిపారు. గమనించి, సహకరించాలన్నారు.

యోగా పోటీల్లో సింగరాయకొండ విద్యార్థిని సత్తా


దేవశ్రీతన్వీ, లావణ్యను అభినందిస్తున్న హెచ్‌ఎం

సింగరాయకొండ: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎ.దేవశ్రీతన్వి కర్నూలులోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 48వ యోగాసన రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ చాంపియన్‌షిప్‌లో అండర్-12 విభాగంలో తృతీయ స్థానం సాధించిందని హెచ్‌ఎం కె.మహాలక్ష్మి తెలిపారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని ఎల్.లావణ్య సీనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 4వ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. నవంబర్ 26 నుంచి 29వ తేదీ వరకు గౌహతిలో నిర్వహించే జాతీయ స్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.

వైఎస్సార్ పెన్షన్ కానుక


నూతన పెన్షన్‌లను పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

పామూరు: వైఎస్సార్ పెన్షన్ కానుక అవ్వాతాతలకు దన్నుగా నిలుస్తోందని ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. కంబాలదిన్నె సచివాయంలో శుక్రవారం నగదు అందజేశారు. గంగసాని హుసేన్‌రెడ్డి, పువ్వాడి రాంబాబు, సర్పంచ్ నీలం వెంకటరమణమ్మ, గట్లా విజయబాస్కర్‌రెడ్డి, యరగొర్ల నరసింహ, పిచ్చాల తిరుపతిరెడ్డి, కొల్లా రమణయ్య, నక్కా మాల్యాద్రి పాల్గొన్నారు.

చట్ట సభలపై అవగాహన కలిగి ఉండాలి


మాక్ పార్లమెంట్‌పై వివరిస్తున్న హెచ్‌ఎం

సీఎస్‌పురం (పామూరు): విద్యార్థులు చట్ట సభలపై అవగాహన కలిగి ఉండాలని అరివేముల జెడ్పీహెచ్ఎస్ హెచ్‌ఎం కె. పాపేసం పంతులు అన్నారు. అరివేముల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాక్ పార్లమెంట్ నిర్వహించారు. సోషల్ ఉపాధ్యాయుడు ఇండ్లా ప్రసాద్ పర్యవేక్షించారు. ఉపాధ్యాయులు జి.సుప్రజ, ఎస్.భారతి, యన్.వి.నారాయణ, జి.శ్రీహరి పాల్గొన్నారు.

ఉత్సాహంగా స్కూల్ గేమ్స్


పామూరు: స్కూల్స్‌గేమ్స్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

పామూరు: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ సత్తాచాటి పాఠశాలకు పేరుప్రతిష్టలు తేవాలని ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, ఎంఈవో గరికపాటి కరుణకుమారి అన్నారు. లక్ష్మీనరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చైర్మన్, హెచ్‌ఎం సయ్యద్ ఇసాక్ అధ్యక్షతన ఆటల పోటీలను ప్రారంభించారు. క్రీడల నిర్వహణ కోఆర్డినేటర్, పీడీ షేక్ రహిమాన్, కోఆప్షన్ షేక్ నాయబ్ రసూల్, సర్పంచ్ మన్నేపల్లి విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరులో..


క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

టంగుటూరు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి ఆటల పోటీలను ఎంఈఓలు చెంచుపున్నయ్య, తన్నీరు బాలాజీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కోఆర్డినేటర్ అరుణ, హెచ్‌ఎం తులసి ప్రభ తదితరులు పాల్గొన్నారు. స్కూల్ గేమ్స్‌లో మర్లపాడు హైస్కూల్ విద్యార్థులు 13 మంది అండర్-14, అండర్-17 విభాగంలో సత్తా చాటారని హెచ్‌ఎం ఆదినారాయణ తెలిపారు.

క్రీడలు స్ఫూర్తి నింపుతాయి

కనిగిరి రూరల్: క్రీడలు విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతాయని జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి అన్నారు. దిరిశవంచ జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పోటీలు ప్రారంభించారు. ఎంఈఓ ఉడుముల నారాయణరెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్లు, స్వర్ణ కుమార్, ఎంపీటీసీ అల్లు రమ్మ, మాజీ ఎంపీటీసీ ఆదిరెడ్డి, రవి, రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పరిశీలన


డ్రైనేజీ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ పద్మ

సింగరాయకొండ: మండలంలోని మూలగుంటపాడు పంచాయతీ విద్యానగర్-1వ లైను నుంచి నక్కపాలెం వరకు సుమారు రూ.30 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని శుక్రవారం ఒంగోలు డీఎల్‌పీఓ పద్మ పరిశీలించారు. నిర్మాణ పనుల్లో పూర్తి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నట్లు సర్పంచ్ డాక్టర్ శివరామిరెడ్డి పేర్కొన్నారు. కాలువ నిర్మాణంతో విద్యానగర్‌కు డ్రైనేజీ సమస్య తీరుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి కె.రామారావు, జూనియర్ అసిస్టెంట్ షేక్ నూర్‌అహ్మద్ పాల్గొన్నారు.

బ్యార్నీలు రెన్యువల్ చేయించుకోవాలి


వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

టంగుటూరు: పొగాకు రైతులు తమ పొగాకు బ్యార్నీలు సాధారణ ఫీజుతో రెన్యువల్, రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక వేలం కేంద్రంలో శుక్రవారం బ్యార్నీ రెన్యువల్, రిజిస్ట్రేషన్‌పై విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధారణ రుసుం చెల్లించడానికి అక్టోబర్ 26 వరకు, 26 నుంచి నంవబర్ 9వ తేదీ వరకు రూ.100 అపరాధ రుసుంతో, నంవబర్ 20వ తేదీ వరకు రూ.400 అపరాధ రుసుంతో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. బోర్డు అనుమతించిన మేరకే రైతులు పొగాకు సాగు చేయాలని స్పష్టం చేశారు. అనధికారికంగా పొగాకు సాగు చేయడం, అనుమతి లేకుండా బ్యార్నీలు నిర్మిస్తే జరిమానా తప్పదని హెచ్చరించారు. ఈ ఏడాది ఒక్కో బ్యార్నీ పరిధిలో 1.90 హెక్టార్ల(4.75 ఎకరాలు) సాగుకు, 3,550 కేజీ పొగాకు అమ్ముకునేందుకు బోర్డు అనుమతి ఇచ్చిందని తెలిపారు. ఒకటీ రెండు రోజుల్లో వర్షం పడే సూచనలు ఉన్నందు వల్ల పొగాకు నారుమళ్లు సాగు చేస్తున్న రైతులు ఆచ్ఛాదనం చేసుకోవాలని సూచించారు. తద్వారా నారుమడిలో చల్లిన చిత్తనం వర్షం నీటికి కొట్టుకుపోకుండా నిలబడుతుందన్నారు. వర్షం నీరు బయటకు పోయేలా నారుమడుల మధ్య కాలువలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ఇంటింటికీ మెరుగైన వైద్య సేవలు


రోగులకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ శ్రీధర్‌రెడ్డి

జరుగుమల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ కంచుకొండ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని దావగూడూరు గ్రామంలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వైద్య శిబిరంలో 150 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అలాగే నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే ట్రైనర్ ఎస్‌కే అక్బర్ బాషా ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. ఆరోగ్య సేవలు అందుతున్న తీరుపై ప్రజల స్పందన తెలుసుకున్నారు. సర్వే కార్యక్రమాన్ని జిల్లా మలేరియా యూనిట్ అధికారి జ్ఞానశ్రీ పర్యవేక్షించారు. ఎంపీహెచ్‌పీ తిరుపతమ్మ, ఏఎన్‌ఎం తేజ, ఎంహెచ్‌పీ లిఖిత పాల్గొన్నారు.

ఎన్‌ఎఫ్‌ఎస్ హెచ్ సర్వే


సర్వే నిర్వహిస్తున్న హెల్త్ సిబ్బంది

హనుమంతునిపాడు: మండల కేంద్రంలో శుక్రవారం వివిధ ఆర్థిక పథకాలు, హెల్త్ ఇన్సూరెన్సు స్కీం కింద ఇంటింటికీ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మూరక ప్రతాపురెడ్డి మాట్లాడుతూ పీఎంవీవై కింద, జేఎస్‌వై కింద, ఆరోగ్య ఆసరా కింద బీమా స్కీమ్‌లు కింద వారిని వివరాలు సేకరిస్తున్నామన్నారు. కోవిడ్ సోకిన వారి విరాలు, వైద్య తీసుకున్న విధానంపై, క్షయ, రక్తహీనత, హెపటైటిస్ బి, హెపటైటిస్ సి వ్యాధుల గురించి, ఎయిడ్స్, ప్రసూత సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, అంటు వ్యాధులపై ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ సర్వే నిర్వహిస్తున్నామన్నారు. సీహెచ్‌ఓ కేవీ చెన్నయ్య, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశలున్నారు.